# డిసెంబర్ నాటికి టిడ్కో ఇళ్లు అందజేత

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని
- పోణంగి లేఅవుట్ పరిశీలన


పోణంగి జగనన్న లేఅవుట్‌ను పరిశీలిస్తున్న మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యేలు ఆళ్ల నాని, డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): టిడ్కో ఇళ్ల నిర్మాణం చురుగ్గా సాగుతోందని, వీటిని డిసెంబర్ నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మాజీ మంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని చెప్పారు. మంగళవారం పోణంగిలో గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌తో కలిసి ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం నాని పాత్రికేయులతో మాట్లాడారు. డిసెంబరు నాటికి టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తామన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణంపై వస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఆరు వేల ఇళ్ల నిర్మాణాలు ప్రతిపాదించి కొందరు లబ్ధిదారుల నుంచి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేశారని తెలిపారు. డబ్బు వసూలుపై ఉన్న శ్రద్ధ ఇళ్ల నిర్మాణాలపై పెట్టలేదని ఆరోపించారు. అప్పులు చేసిన లబ్ధిదారులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఆరు వేల ఇళ్లకు గాను కేవలం రెండు వేల ఇళ్లు మొదలు పెట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై కూడా నిర్లక్ష్యం చూపారని తెలిపారు. ఆ సమయంలో పాదయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టిడ్కో, ఇందిరమ్మ ఇళ్ల సమస్యను పరిష్కరించి, నిర్మాణాలను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. ఏలూరులో రెండు వేల టిడ్కో ఇళ్లకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, డిసెంబర్‌లోగా పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు.

**సొమ్ము వెనక్కిచ్చేలా ప్రణాళిక**

గత ప్రభుత్వంలో వసూలు చేసిన సొమ్మును కూడా వెనక్కి వచ్చేలాగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని నాని చెప్పారు. మిగిలిన నాలుగు వేల ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి టిడ్కో భ్రమ నుంచి బయటకు తీసుకొచ్చి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతోపాటు రూ.1.80 లక్షల ఆర్థిక సాయం, డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ.35 వేలు అదనపు సౌకర్యం కల్పించామని వివరించారు. ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టినట్టు చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఎనిమిది వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని గుర్తుచేశారు. వైఎస్ కాలనీ, వంగాయగూడెం, ఇందిరమ్మ కాలనీల్లో ఇళ్లు మంజూరు చేశామన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణాలపై శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలను ఆదాయం వనరులుగా మార్చుకుందన్నారు. మారుపేర్లతో దొంగపట్టాలు సృష్టించి మారుపేర్లపై అమ్ముకున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీలు శిథిలావస్థ పరిస్థితికి తీసుకొచ్చారని చెప్పారు. అయితే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక ఇందిరమ్మ కాలనీల్లో రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించారని వివరించారు.

**ఇళ్ల నిర్మాణం సంతృప్తికరం**

ఏలూరు(మెట్రో): నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరు నియోజకవర్గంలోని పోణంగి లేఅవుట్ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణలను గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, హౌసింగ్ ఎండీ లక్ష్మీ షాతో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలంలో అముదాల అప్పల స్వామి కాలనీకి చెందిన లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను చూసి వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం


మజ్జిగ పంపిణీ చేస్తున్న మేయర్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్ సుధీర్‌బాబు

ఏలూరు టౌన్: వేసవిలో ఎండవేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం పొందేందుకు, దాహార్తిని తీర్చేందుకు ఏలూరు కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ చెప్పారు. మంగళవారం ఉదయం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ వేడిమి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, అసోసియేషన్లు ముందుకు రావాలని మేయర్ నూర్జహాన్ కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేషన్ డీఈ కొండలరావు, హరనాథ్‌బాబు తదితరులున్నారు.

## క్లుప్తంగా

### ఉత్సాహంగా జగనన్నే మా నమ్మకం


అశీలమెట్ట ప్రాంతంలో కరపత్రం అందిస్తున్న సచివాలయ కన్వీనర్ కిరణ్

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదేశాల మేరకు మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఆధ్వర్యంలో నగరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను, కరపత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. 50వ డివిజన్ ఆశీలమెట్ట ప్రాంతంలో సచివాలయ కన్వీనర్లు సీహెచ్ కిరణ్, గవరపేట నాయుడు ఆధ్వర్యంలో గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారికి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు.

### ముగిసిన ఇంటింటా ధ్యానం


ముగింపు కార్యక్రమంలో ధ్యానం చేస్తున్న పిరమిడ్ సభ్యులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ సూచనలతో సీనియర్ పిరమిడ్ మాస్టర్ మాజేటి శేషగిరి, మాజేటి శ్యామల మార్గదర్శనంలో కనకాల వరలక్ష్మి ఆధ్వర్యంలో నగరంలో చేపట్టిన 108 రోజుల ఇంటింటా ధ్యాన కార్యక్రమం మంగళవారం దిగ్విజయంగా ముగిసింది. 108వ రోజు దొండపాడు దత్తాశ్రమం వద్ద నారాయణ గురూజీ పిరమిడ్ లో ధ్యానం, సత్సంగం నిర్వహించి కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం అలరించింది. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ మాజేటి శేషగిరి మాట్లాడుతూ ప్రతిరోజు తమ వయసు ఎంతో అన్ని నిమిషాలు ధ్యానం చేస్తే మనసు ఎక్కడెక్కడో సంచరించడాన్ని నివారించడంతోపాటు ఆందోళన కరమైన ఆలోచనని తగ్గించవచ్చని, ధ్యాన సాధన ద్వారా అంతర్గతంగా సతమతం అవుతున్న ఆందోళనకరమైన ఆలోచన నుంచి బయట పడవచ్చని అన్నారు. కార్యక్రమంలో నారాయణ గురుజీ, కూర్మాల లక్ష్మి, నామగిరి మంజులత, రాధా జోశ్యుల, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### డీఐజీని కలిసిన టీం ఫర్ గుడ్ గవర్నెన్స్


డీఐజీ అశోక్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గుడ్ గవర్నెన్స్ నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌ను టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు కమ్మ శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గజపతిరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంగళవారం ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో డీఐజీని కలిశారు. రేంజ్ పరిధిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షుడు యూఎస్వీ సత్యనారాయణ, కార్యదర్శి ఐనాల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్, ఉపాధ్యక్షుడు సీహెచ్ పవన్‌కుమార్, ఏలూరు నగర అధ్యక్షుడు యు.శ్రీనివాస్, కార్యదర్శి బి.పుల్లయ్య, ఏలూరు రూరల్ మండల అధ్యక్షుడు జంగా నారాయణ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తాం

**మంత్రి జోగి రమేష్**

ఏలూరు(మెట్రో): ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేస్తామని మంత్రి జోగి రమేష్ అన్నారు. మంగళవారం ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి రమేష్‌ని జిల్లా రైతాంగం కలిసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అభ్యర్థించారు. దీంతో మంత్రి రమేష్ అక్కడిక్కడే పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. శాఖాపరమైన, సాంకేతిక కారణాలు, వాహనాల లభ్యత లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొద్దిమేర నెమ్మదిగా సాగుతోందని అధికారులు చెప్పగా, జాప్యం చేయవద్దని మంత్రి రమేష్ వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి పెద్దపీట వేస్తుండగా సాంకేతిక, మానవ తప్పిదాల వల్ల ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయడం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన చోట సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో వదంతులను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యను విన్నవించిన వెంటనే పరిష్కారం దిశగా మంత్రి స్పందిచడం పట్ల గోదావరి జిల్లా రైతులు మంత్రి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**మంత్రి రమేష్‌కు ఘన స్వాగతం**

ఏలూరు(మెట్రో): గృహ నిర్మాణ సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు ఏలూరు విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని నివాసానికి చేరుకున్న మంత్రి రమేష్ ఏలూరు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. మంత్రి రమేష్‌కు స్వాగతం పలికిన వారిలో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, సాహిత్య అకాడమి చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, మెడికల్ బోర్డ్ సభ్యుడు దిరిశాల ప్రసాద్, ఎంఆర్‌డీ బలరాం, బీసీ నాయకులు కిలాడి దుర్గారావు, ఆర్డీఓ కె.పెంచలకిషోర్, హౌసింగ్ పీడీ టి.వేణుగోపాల్, తహసీల్దార్ బి.సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

**పోణంగిలో సత్కారం**

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గం పోణంగిలోని జగనన్న కాలనీలో చేపట్టిన నిర్మాణ పనుల పర్యవేక్షణకు విచ్చేసిన గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు మాజీ మంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, వైఎస్సార్‌సీపీ పోణంగి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి రమేష్‌కు ఏలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, కార్పొరేటర్ దారపు అనుష తేజ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# ప్రతి ఇంటా.. సంక్షేమ పంట

- ఏలూరు 12వ డివిజన్‌లో 92వ రోజు 'గడపగడపకు మన ప్రభుత్వం'
- ఎమ్మెల్యే ఆళ్ల నాని


ఏలూరు 12వ డివిజన్‌లో పథకాల వర్తింపుపై లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ప్రతి ఇంటా సంక్షేమాల పంట పండిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మేలు చేస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు వన్‌టౌన్ 12వ డివిజన్‌లో కొత్తగూడెం సెంటర్ పోతురాజు గుడి నుంచి 92వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. నానికి డివిజన్‌లోని వైఎస్సార్‌సీపీ నాయకులు సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక లోపంతో ఎవరైనా సంక్షేమ పథకాలకు దూరమైతే వాటిని పరిష్కరించి అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఉన్నత లక్ష్యంతో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే ధ్యేయంతో సుమారు 32 వేల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. మూడు జగనన్న లే అవుట్లలో సుమారుగా 15 వేల ఇళ్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్లు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. పేదలు తమ సొంత ఇంటిలో సంతోషంగా జీవించేలా పక్కా ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే నాని వివరించారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, బండారు కిరణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు నున్న స్వాతి శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, జనపరెడ్డి కనకశ్రీ రాజేశ్వరి, కలవకొల్లు సాంబ, పాము పద్మ శామ్యూల్, పార్టీ నాయకులు మోటమర్రి సదానందం, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ ఎండీ కైసర్, జిజ్జువరపు రమేష్, యల్లాపు మోజెస్, పిట్టా ధనుంజయ్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పీఓ కృష్ణమూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు


తాగునీరు సరఫరాపై కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: గ్రామాల్లో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై మంగళవారం ఆయన తన కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో ప్రభుత్వం రూ.10 కోట్ల రూర్బన్ నిధులతో తాగునీటి వ్యవస్థ అభివృద్ధి చేసిందన్నారు. ఇందులో 12 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 4 సంపులు నిర్మించిందని తెలిపారు. 15 గ్రామాల్లో సుమారు 20 కిలోమీటర్ల దూరం గల కొత్త పైప్‌లైన్ వేసిందన్నారు. అయినప్పటికీ పలు గ్రామాల్లో శివారు ప్రాంతాల్లో ఇళ్లకు తాగునీరు సరఫరా కావడం లేదని మహిళలు ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. దీనిపై స్పందించిన జాలిపూడి, ప్రత్తికోళ్లలంక, కోమటిలంక కార్యదర్శులు తాగునీరు సరఫరా సమయంలో కొందరు మోటార్లు వేసి నీరు తోడేయడం వల్లే శివారు ఇళ్లకు నీరు సరఫరా కావడం లేదని చెప్పారు. అవసరమైతే సరఫరా సమయంలో విద్యుత్ సరఫరా నిలిపాలని ఎంపీపీ సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న 60 రోజులకు సరిపడేలా తాగునీటి చెరువులు నింపుతున్నామన్నారు. జాలిపూడి, మాదేపల్లి, చాటపర్రులో ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తు చేశామన్నారు. రెండు రోజుల్లో ఫిల్టర్ చేసి పరీక్షిస్తామన్నారు. కొల్లేరులో గ్రామాల ప్రజలకు రోజుకు నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు అవసరమౌతుందన్నారు. ఇందుకోసం మొండికోడు రిజర్వాయర్ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీరు ఫిల్టర్ చేసి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో వంతుల వారీగా నీటి సరఫరా చేసుకోవడం వల్ల ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. రూ.30 లక్షలతో కొత్త పైప్‌లైన్ వేసినప్పటికీ ఫోర్స్ లేకపోవడం వల్ల కోమటిలంక ప్రజలకు తాగునీరు అందడం లేదన్నారు. దీంతో ఎంపీపీ వేసవి ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు. తొలుత తాగునీరు సరఫరాపై గ్రామాల వారీగా చేపట్టిన పనుల వీడియోను కార్యదర్శులు ఎంపీపీకి సెల్‌ఫోన్‌లో చూపించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సరళకుమారి, కార్యదర్శులు రవీంద్ర, ప్రసాద్, కుమార్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని సాగనంపుదాం


ప్రచార భేరిలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

ఏలూరు (టూటౌన్): ప్రజలపై ధరల భారం మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ప్రజా సంపదను దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని అధికారం నుంచి సాగనంపుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఎం నగర కార్యదర్శి పి.కిషోర్ పిలుపునిచ్చారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమం నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయన్నారు. నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచేశారని వాపోయారు. తాను అధికారంలోకి వస్తే పేదల అక్కౌంట్‌ల్లోకి రూ.15 లక్షలు డబ్బులు వేస్తానన్న మోదీ బ్యాంకు అక్కౌంట్లపై అదనపు చార్జీలు వేసి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం రాయితీల పేరుతో ప్రజలపై పన్నుల పేరుతో రాబడుతున్న ఆదాయమంతా రిలయన్స్ అంబాని, గౌతమ్ అదాని వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ దేశ ప్రజలపై మోయలేని భారాలు వేయడమే కాకుండా, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇలా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పి.ఆదిశేషు, నగర నాయకులు బి.జగన్నాథరావు, జె.గోపి, ఏసుబాబు, పల్లి మాణిక్యాలరావు, కోటేశ్వరరావు, సీపీఐ నాయకులు కడుపు కన్నయ్య, ప్రసాద్, ఎం.విజయ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానానికి అంగీకారం


సాయిధరమ్‌తేజ్ ద్వారా నేత్ర దాన పత్రం అందిస్తున్న భాస్కర్

ఏలూరు టౌన్: నేత్రదానానికి ఏలూరుకు చెందిన దివ్యాంగుడు, హిందీ పండిట్ అలా భాస్కర్ అంగీకారం తెలిపారు. తన నేత్రాలను చిరంజీవి ఐ బ్యాంకుకు దానం చేస్తూ అంగీకార పత్రాన్ని ఏలూరు సీఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఇటీవల నిర్వహించిన విరూపాక్ష ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో సినీ హీరో సాయిధరమ్‌తేజ్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అలా భాస్కర్‌కు వికలాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి నటరాజ్ అభినందనలు తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

పెదపాడు: స్థానిక బళ్లరేవు తూము సెంటర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానానికి ఏలూరు వాస్తవ్యులు కొల్లిపర శ్రీనివాస భగవాన్, పద్మలత దంపతులు కాశీ యాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రేములగడ్డ రాము పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెదపాడు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయాలకు కారణమైన మరో వ్యక్తిపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మండలంలోని జయపురానికి చెందిన ఘంటసాల ఎలీషా జయపురం నుంచి తన మోటారు సైకిల్‌పై ఏలూరు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఎలిషాకు రక్తపు గాయాలు కావడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పెదపాడు ఎస్సై బి.నాగబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మద్ది అంజన్నకు పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామికి మంగళవారం ఆలయ ప్రధానార్చకులు వేదాంతం వెంకటాచార్యులు తమలపాకులతో విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. 800 మంది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. స్వామివారికి ఆదాయం రూ: 1,06,946 వచ్చినట్లు చెప్పారు.

## 'మా జీవితాల్లో వెలుగులు నింపారు'


అజయ్ జైన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న సచివాలయ సిబ్బంది

ఏలూరు టౌన్: దేశంలోనే ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసి సచివాలయాల్లో భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించి నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉన్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అసోసియేషన్ 13/2020 రీజనల్ కోఆర్డినేటర్ జీవీఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.24 లక్షల మంది నిరుద్యోగ యువతకు శాశ్వత ఉద్యోగావకాశాలు కల్పించి సచివాలయాల్లో పోస్టులు భర్తీ చేసి, రెగ్యూలర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. సచివాలయాల్లో సెకండ్ ఫేజ్‌లో ఉద్యోగ నియామకాలు పొందిన వారికి జీఓ నెంబర్ 3 రిలీజ్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏలూరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర గృహనిర్మాణశాఖ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్న, జీవన్, శ్రీనివాస్, షాహీద్, ప్రకాష్, శశికాంత్, సందీప్ తదితరులున్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

**ఏసీ బస్సులు..**

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 29 |
| ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర) | 21.00 | 33 |
| ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి) | 22.00 | 45 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 37 |

**సూపర్ లగ్జరీ**

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్ఈఎల్ | 21.45 | 4820 | 29 |
| ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 24 |
| ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 32 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4804 | 32 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 25 |
| ఏలూరు - బీహెచ్ఈఎల్ | 22.15 | 34820 | 33 |
| ఏలూరు -బీహెచ్ఈఎల్ | 09.00 | 4794 | 34 |
| ఏలూరు - విశాఖపట్నం | 12.00 | 4840 | 34 |
| ఏలూరు -విశాఖపట్నం | 22.00 | 4838 | 34 |
| ఏలూరు - బెంగళూరు | 14.00 | 4021 | -- |
| ఏలూరు -తిరుపతి | 16.00 | 4830 | 33 |

**దేవాదాయ ధర్మాదాయ శాఖ**

[illegible]

| క్ర.సం. | వివరం | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|
| 1. | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2. | | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | |
| 3. | | [illegible] | [illegible] | 10 | [illegible] | [illegible] | |
| 4 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | |

[illegible]

ఏలూరు, ది.16-04-2023 — [illegible]